## పరమేశ్వరుడి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి

❖ *మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్*



**దశ, హన్మకొండ ప్రతినిధి:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వడ్డేపల్లి లోని ప్రసిద్ధ రాజరాజేశ్వర స్వామి దేవాలయ శివ లింగానికి మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆ పరమశివుడి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని తెలిపారు. అనంతరం ఆరేపల్లెలోని గురుధామ్ లో శివరాత్రి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**దశ, పరకాల:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సంగెం మండల కేంద్రంలో పర్యటించి మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ గంగాభవాని సమేత సంగమేశ్వర స్వామి దేవాలయం తో పాటు కుంటపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అంతకుముందు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ పవిత్రమైన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భగవంతుడు పరమేశ్వరుడు మీ కుటుంబాలకి ఆయురారోగ్యాలు,ఐశ్వర్యం, సుఖశాంతులు పచ్చని పంటలు ప్రసాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## అహ్మదిపూర్ లోని కూడవెల్లి వాగుకు జలకళ



**దశ, గజ్వేల్:** రైతుల సాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గజ్వేల్ మండలం కొడకండ్లలోని మల్లన్న సాగర్ కాలువ నుంచి కొండపోచమ్మ వైపు వెళ్లే గేటు ద్వారా కూడవెల్లి వాగులోకి నీటిని విడుదల చేశారు. మహాశివరాత్రి సందర్భంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి రైతులతో కలిసి నీటిని వదిలారు. మల్లన్న సాగర్ నుంచి నీటి విడుదలతో అహ్మదిపూర్ కూడవెల్లి వాగులో ప్రవాహం పెరిగింది. దీంతో గ్రామ రైతులు, కాంగ్రెస్ నాయకులు, యువకులు కలిసి గోదావరి జలాలకు పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి ఆనందం వ్యక్తం చేశారు. వాగులోకి నీటిని విడుదల చేయించినందుకు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల వేల ఎకరాలకు సాగునీరు అందడంతో వరి పంటలకు ఊరట లభించిందని రైతులు పేర్కొన్నారు. పంట పొలాలు ఎండిపోకుండా నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. రబీ సాగు పూర్తయ్యే వరకు నీటిని వృథా చేయకుండా పంట పొలాలకు మాత్రమే వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ రామచంద్రం రెడ్డి, గ్రామ అధ్యక్షుడు అందోల్ నరసింహులు, ఆకుల ప్రభాకర్ ఇతర నాయకులు, సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో మహాశివరాత్రి సందర్భంగా పండ్ల పంపిణీ



**దశ, గజ్వేల్:** గజ్వేల్ పట్టణంలోని శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయం లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో చేపట్టారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు పండ్లు పంపిణీ చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, పవిత్రమైన మహాశివరాత్రి రోజున భక్తులకు పండ్లు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భగవంతుడు శివయ్య ఆశీస్సులతో అందరూ సుఖశాంతులతో, ఐశ్వర్యసంపదలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# ఘన విజయం సాధించి సొంతగూటికి చేరుకున్న నేనావత్ శిభారాణి-రాజేందర్



❖ *5వ వార్డు అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానన్న ఎమ్మెల్యే నాగరాజు*

**దశ, వర్ధన్నపేట:** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన నేతావత్ శిభారాణి-రాజేందర్ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమక్షంలో తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి ఆమెను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నేతావత్ శిభారాణి-రాజేందర్ మాట్లాడుతూ, 5వ వార్డు ప్రజల ఆదరణతో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన తాను, నా సొంత పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీలో మా స్థానిక ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో మంత్రి ద్వారా పార్టీలో చేరడం నాకు చాలా సంతోషంగా ఉంది. వార్డు అభివృద్ధి మరింత వేగంగా జరగాలనే దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. 5వ వార్డు పరిధిలోని తండాలు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ సాధ్యం ప్రజలందరికీ నేను ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అందించాలనే గొప్ప సంకల్పంతోనే నేడు కాంగ్రెస్ పార్టీలో చేరాము. ప్రజల ఆశలు నెరవేర్చేందుకు కృషి చేస్తానని, అందరి సహకారం కోరుతూ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, అభివృద్ధి దిశగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతావత్ శిభారాణి-రాజేందర్ కి స్వాగతం పలికారు. వార్డు అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, బండి చైతన్య రెడ్డి, 5వ వార్డు కాంగ్రెస్ నాయకులు రాందాస్ నాయక్, బావుసింగ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## కోరిన భక్తులకు కొంగు బంగారం భవాని శంకర స్వామి దేవాలయం

**దశ వరంగల్:** మన వరంగల్ పట్టణం నందలి రంగసాయిపేట గ్రామంలోని అతి పురాతనమైన కాకతీయుల కాలం నాటి శివాలయం శ్రీ భవాని శంకర దేవాలయం మేరవాడ శివాలయం గా పేరుగాంచిన ఈ శివాలయం, ఇక్కడ శివలింగం ఎంతో మహిమాన్వితమై కోరిన భక్తులకు కొంగు బంగారం గా నిలిచింది భక్తులందరినీ రక్షించు కాపాడుతున్న స్వామి వారు అని నానుడి,

లోకకళ్యాణార్థమై ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మహాశివరాత్రి పర్వదినాన ఉదయం 5 గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేక రుద్ర హోమం సాయంకాలం భవానీ శంకర స్వామి కళ్యాణం అత్యంత దేదీప్యమానంగా జరిపించారు భవాని శంకర దేవాలయ కమిటీ భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు భవాని శంకర్ స్వామి కృపాకటాక్షాలు పొందారు, ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శివప్రసాద్ శర్మ, గౌరవ అధ్యక్షులు కొల్లూరి యోగానంద్, అధ్యక్షులు శ్రీపాద మనోహర్, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి నరసింహ ప్రసాద్, కార్యదర్శి బేల శ్యాంసుందర్, కోశాధికారి శ్రీపాద హరిప్రసాద్, సహాయ కార్యదర్శి రాగి బ్రహ్మానంద చారి పాల్గొని కార్యక్రమాన్ని చాలా ఘనంగా నిర్వహించారు.



## ఈనెల 18 నుంచి యాదగిరిగుట్టలో బ్రహ్మోత్సవాలు

**దశ యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 18 నుంచి ప్రారంభమవుతున్నట్లు ఆలయ ఈఓ భవాని శంకర్ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈనెల 18న స్వస్తివాచనం తో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై 28 వ తేదీన రాత్రి డోలోత్సవం తో ముగియనున్నాయి.

24వ తేదీన రాత్రి ఎదుర్కోలు,25వ తేదీన రాత్రి తిరు కళ్యాణ మహోత్సవం,26వ తేదీన రాత్రి దివ్య విమాన రథోత్సవం జరగనున్నాయి. 20వ తేదీ నుండి 26 వ తేదీ వరకు ఉదయం సాయంత్రం స్వామి వారి వివిధ అలంకార సేవలు జరుగుతాయి....20 వేల రూపాయల రుసుము చెల్లిస్తే అన్ని అలంకార సేవల్లో దంపతులు పాల్గొనే అవకాశం కల్పిస్తాం.20 వేలు చెల్లించి అన్ని అలంకార సేవల్లో పాల్గొనే దంపతులకు అంతరాలయ దర్శనం తో పాటు శేల్లా,కనుమ,వేదాశీర్వచనం, అభిషేకం లడ్డు ప్రసాదం అందిస్తాం.

బ్రహ్మోత్సవాల సందర్భంగా 100 మంది యాజ్ఞాచార్యులు,ఋత్వికులకు ఆహ్వానం పంపించాం. అలంకార సేవలను అలంకరించడానికి గత సంవత్సరం మాదిరిగా ఆత్రేయ బృందానికి ఆహ్వానం అందించాము..స్వామి వారి కల్యాణాన్ని ఆలయ ఉత్తర మాడ వీధిలో నిర్వహిస్తాం.బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తాం.. 16 వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుండి 3.30 వరకు ఆలయ శుద్ధి చేస్తాం..ఆలయ శుద్ధి సమయంలో భక్తులకు దర్శనం నిలిపివేస్తాం. బ్రహ్మోత్సవాలు జరిగే సమయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తాం.. బ్రహ్మోత్సవాలు జరిగే 11 రోజులు అన్న ప్రసాద కేంద్రం లో 2500 మందికి అన్న ప్రసాదం వితరణ చేస్తాం. ఎదుర్కోలు, కళ్యాణం, రథోత్సవం రోజు రాత్రి 500 మందికి భోజనం సదుపాయం కల్పిస్తాం...


## స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ విప్‌గా సౌదరపల్లి సంపత్ రాజ్ ప్రకటించిన కడియం శ్రీహరి



**దశ, స్టేషన్ ఘనపూర్:** మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలకు సంబందించి కాంగ్రెస్ పార్టీ విప్ గా 9వ వార్డు కౌన్సిలర్ సౌదరపల్లి సంపత్ రాజ్ ని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రకటించారు. ఈ సందర్భంగా హన్మకొండ లోని ఎమ్మెల్యే నివాసంలో సంపత్ రాజ్ ని విప్ గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేయిస్తంభాల ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**దశ, హనుమకొండ:** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య చారిత్రక రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంను సందర్శించారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పూజలు చేశారు. మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా నిర్వహించిన శివ-పార్వతుల కళ్యాణ మహోత్సవంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, దేశంలో శాంతి, సుభిక్షం నెలకొనాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్వామివారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో ఎంపీ గారికి ఆశీర్వచనాలు అందజేశారు.అనంతరం ఆలయ నిర్వహణ,భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులతో ఎంపీ మాట్లాడారు. శివరాత్రి సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చిన



నేపథ్యంలో, ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించిన దేవస్థాన సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, దేవస్థాన అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.





## బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్

❖ *బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్*

**దశ, హన్మకొండ ప్రతినిధి:** బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ... సంత్ సేవాలాల్ జయంతిని కేసీఆర్ సెలవు దినంగా, ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని అన్నారు. ఈ సమస్త జీవకోటికి మాతృరూపం స్వీకరించాలని సేవాలాల్ బోధించారని తెలిపారు. హింస పాపమని, మత్తు, ధూమ పానం మానవాళికి శాపం అని అన్నారు. సంత్ సేవాలాల్ మహరాజ్ మహిమలు అద్భుతమైనవని అన్నారు. సేవాలాల్ మహరాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని తెలిపారు. సంత్ సేవాలాల్ మహరాజ్ విగ్రహాలను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మేకల బాబు రావు, నాయకులు దువ్వ కనకరాజు, కోటేశ్వర్ రావు, కొండ్ర శంకర్, పొల్లపెల్లి రామ్మూర్తి, మూటిక రాజు, వరుణ్, బంటీ, సారిక, దేవేందర్, సంపతి రఘు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రభుత్వం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలి: న్యాయవాది ఇడుగు రజినీకాంత్

**దశ, ఓయూ:** రాష్ట్రంలో న్యాయవాదుల పైన జరుగుతున్న దాడులను యువ న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. న్యాయవాదుల పైన జరుగుతున్న దాడులను ఖండిస్తూ ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద హైకోర్టు న్యాయవాది ఇడుగు రజినీకాంత్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నల్ల రిబ్బన్ లు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాది ఇడుగు రజినీకాంత్ మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ కోసం తెలంగాణ రాష్ట్రంలో అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావాలన్నారు. న్యాయవాదులపైన ఎవరైనా దాడులు చేస్తే తక్షణమే వారి పైన చర్యలు తీసుకునే విధంగా చట్టాన్ని రూపొందించాలన్నారు. రాష్ట్రంలో న్యాయవాదుల భద్రత కొరకు సరైన చట్టాలు లేకపోవడం వల్ల నిత్యం న్యాయవాదులపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఈ దాడులలో న్యాయవాదులు తమ విలువైన ప్రాణాలను కోల్పోవడం బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. రాజస్థాన్ రాష్ట్రంలో అమలు పరిచినటువంటి అడ్వకేట్ యాక్ట్ ను తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలన్నారు. అలాగే యువ న్యాయవాదులకు నెలకు 5000 రూపాయల స్టై ఫండ్ ను సైతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నామ సైదులు, కొమ్మనబోయిన సైదులు, చేరాల వంశీ, వంశీ, భూతం రఘు, భగత్ సింగ్, కథల పూర్ రమేష్, ఎన్నపోతుల అరుణ్ కుమార్, నరేందర్, మహేష్,అశ్వన్ తదితరులు న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

